


చిన్నపిల్లలతో కలిసిపోయి కేకలు వేస్తున్నాడు గంగయ్యతాత. అప్పుడే ఆట బెల్లయింది. ఘొల్లుమంటూ అరుస్తూ ఉప్పెన తండులా ఊడిపడ్డారు పిల్లలు. డబ్బులున్నవారు మసాలా, ఐస్‌క్రీం, పకోడీలను కొనుక్కు తింటున్నారు. డబ్బులు లేనివారు తినేవాళ్ళ వంకా, అమ్మేవాళ్ళవంక ఆశగా నోరూరించుకొంటూ చూస్తూ నిలబడ్డారు.

గంగయ్యతాత ప్రతిదినము స్కూలు విడుట మసాలాబుంగతో హాజరుగా ఉంటాడు. ఇతరచోట్ల అమ్మడానికి ఇతని కెందుకో మనసొప్పదు. విద్యార్థులుకూడా గంగయ్యతాతపై పంచప్రాణాలిడుస్తారు. అతనిదగ్గరే కొంటారు. పాపం వారినే నమ్ముకున్న గంగయ్యతాతకు స్కూలుకు సెలవున్నరోజున పిచ్చిపట్టినట్లుంటుంది. అది వ్యాపారదృష్టి కాదు కాని అదో తెలియని సానుభూతి, అనుబంధం.

డబ్బులున్న పిల్లలంతా కొని ఆనందాన్ని జుర్రుతున్నారు. గోపికలతో కృష్ణుడు లీలను జరిపి ఆనందాబ్ధిలో మునిగినట్లు తాతకూడా ఆ విద్యార్థుల బాలలీలనుచూసి మురిసిపోతున్నాడు. అతని దృష్టి అప్రయత్నంగా గేటుదగ్గర ఆగిపోయింది.

తనదగ్గర ప్రతిదినమూ కొనుక్కుతినే ఒక బుడుతడు క్రింద కూర్చుని మోకాళ్ళ మీద తలపెట్టి అమాయకంగా చూస్తున్నాడు. గంగయ్యతాతకు ఎందుకో తన మనవడైన రాముడు గుర్తుకొచ్చాడు.

పాపం తినాలని ఆశ ఉన్నా డబ్బులు మాత్రం లేవేమో! చేత్తో పిలిచాడు తాత.

పిల్లవాడు అమాయకంగా చూశాడు.

'ఇటు రా బాబూ' తాత మళ్ళీ పిలిచాడు. దోషివలె మెల్లిగా నడిచి వచ్చాడా కుర్రవాడు. 'ఏం బాబూ అలా కూర్చున్నావేం? ఈరోజు మసాలా కొనలేదేం?' బుజ్జగించుతూ అడిగాడు తాత.

తాత కళ్ళల్లోకి చూశాడా కుర్రాడు దీనంగా. 'మరే డబ్బులేదుగా' అన్నాడు.

'అమ్మను అడగలేదా బాబూ?' మెల్లిగా ఓదార్చుతూ అడిగాడు తాత.

'అడిగాను. కాని మరే లేదంది' అన్నాడు.

తాతకు కుర్రవాడి భుజంమీద కుట్లు కన్పించింది. పరీక్షగా చూస్తే రెండు మూడు కుట్లు కన్పించాయి. నేర్పుగా కుట్టారు. బహుశా 'గుట్టుగా బ్రతికే తనలాటి పేద కుటుంబ మన్నమాట' తాత మనస్సు చల్లని నవనీతంలా కరిగిపోయింది.

# కాలచక్రం

"సరేలే బాబూ రేపిద్దువులే" అంటూ తాత పొట్లమును కట్టియిచ్చాడు. క్షుర వాడి కళ్ళలో కెంపులు మెరిశాయి. స్వర్గ మునే తిలకించినట్లైనాడు. అది అమాయ కంగా తెలిపే కృతజ్ఞతో ఆనందమో తాత కర్థం కాలేదుకాని ఒక రకమైన మధురానుభూతిని మాత్రం పొందగల్గాడు. లోపల బెల్లయింది. పిల్లలంతా తిన్న కాగి తాలనన్నీ పారవేసి మూతులు తుడుచుకొని లోపలికి పరిగెత్తారు. 'రేపిస్తాలే తాతా' అంటూ చిన్న తడబడుల అడుగులతో వెళ్ళాడా అబ్బాయి.

అయస్కాంత ఆకర్షణలాగా ఏదో ఆక ర్షణ లాగుతున్నట్లు అతడి వంకే చూస్తూ నిలబడ్డాడు తాత. తాత అక్కడే కూర్చు న్నాడు. ఎందుకంటే యింటిబెల్లుకు కూడా కొందరు కొనేవారుంటారు. డబ్బు లింటికి తీసుకుపోయే అంత నిగ్రహశక్తి పిల్లల కుండదని గంగయ్య తాత అనుభవం. యింటిబెల్లుకు కొందరు కొన్నారు. తాత దృష్టి ఆ కుర్రవాణ్ణి వెదికింది. చిరు నవ్వు నవ్వాడతను. తాత తెల్లని క్రొర మీసాలమధ్య వెలలేని ఆణిముత్యాల చిరు నవ్వు వెలిగింది. యిన్నాళ్ళకు గంగయ్య తాతకు బ్రహ్మానందం లభించినట్లయింది ఆ వేళ.

మర్నాటికి కావలసిన వస్తువులు కొను క్కొని బుజాన తగిలించుకున్న గంపలో వేసుకుని యింటి ముఖం పట్టాడు తాత. పట్టణం మున్సిపాలిటీ చూపుకందని కార్మిక వీధిలో కప్పుకూడా సరిగాలేని ఒక చిన్న యిల్లది. ఏదో బంధువులెవరూ రాకున్నా, పల్కరించ కున్నా యింటి కప్పులోంచి వచ్చే టప్పుడూనూ పోయేటప్పుడూనూ తొంగి చూసి పల్కరించి పోతుంటారు భాస్కర, సుధాకరులు.

తాత బుంగదింపి, తడికకు వేసిన చిన్న తాళం తీస్తూ 'రాముడూ' అని పిలి చాడు ప్రక్కింటి వైపుచూస్తూ. సమా ధానం రాలేదూ.

'ఎక్కడకు పొయాడబ్బా' అంటూ యివతలకు వచ్చాడు. మనవడు లేనిదే అసలు యింట్లోకి వెళ్ళ బుద్ధికాదు తాతకి.

'లచ్చమ్మా' మళ్ళీ పిలిచాడు. లోపల పనిచేసుకుంటున్నది బయటకు వచ్చింది. 'ఏందన్నా' అంటూ. 'పిల్లడేడమ్మా?' అడిగాడు తాత.

'బడినుండి యిప్పుడే వచ్చినాడన్నా పీప చెట్టుకాడ ఆడుకోను పోయినాడేమో పిల్చు కొస్తానుండు' అంటూ చిరిగిన పయట కోకను సర్దుకొంటూ వెళ్ళింది లచ్చమ్మ.

తాత లచ్చమ్మవంక కృతజ్ఞత నిండిన కళ్ళతో చూస్తూ నిలబడ్డాడు. ఆమె తాతకేమీకాదు అయినా స్వంత చెల్లికంటె మిన్నగా ఆడ దిక్కులేని తాతకు సహాయం చేస్తున్నది. ఇంతేకాదు తన కొడుకు రంగ డితోబాటు రాముణ్ణికూడా అతిప్రేమతో సాకుతున్నది.

'తాతా' అంటూ పరుగెత్తుకొచ్చాడు రాముడు. లచ్చమ్మ తన కొడుకును కూడా వెంటబెట్టుకొచ్చింది.

'ఎక్కడకు పోయినావు నాయనా' అంటూ రాముడి భుజంమీదతట్టి, రంగడికి దోసెడు నిండా మరమరాలు పోశాడు తాత. మనవడు నడవలేడేమోనని ఎత్తుకొని యింట్లోకి వెళ్ళాడు. దీపం వెలిగించి రాముడి మొఖం చూశాడు. ప్రొద్దుట తాను వండు కున్న కూడు రాముడికింత పెట్టి, తాను తిన్నాడు.

'హే రామచంద్రా' అంటూ మేను వాల్చాడు తాత. పక్కనే జేరాడు రాముడు. 'రాముడూ' ప్రేమతో పిల్చాడు తాత.

'ఊఁ' రాముడు చాపమీద కూర్చుని అక్షరాలు వ్రాస్తున్నాడు.

'శుభ్రంగా వ్రాసుకుంటున్నావా?',

'ఆఅక్షరాలు వచ్చేశాయిగా. పుస్తకాలు కావాలి తాతా. పెన్నుకూడా.'

తాత రాముడి వీపు నిమిరాడు. 'తప్పు కుండా తెస్తారా. చదువు' అన్నాడు.

గ్రుడ్డికాంతిలో తాత కళ్ళల్లో వజ్ర కాంతులవలె తారలు మెరవడం రాముడికి తెలియదు. ముద్దులుపడని అక్షరాలు వ్రాస్తున్న రాముడు ఆగాడు. 'తాతా' పిలిచాడు.

'ఏమిటి బాబూ!'


'మరే ఈవేళ నాకు పంతులమ్మ మాటలు నేర్పించింది'.

'ఏం మాటలురా బాబూ' తాత ఉత్సా హంగా అడిగాడు.

'మరే అమ్మా, నాన్నా, తాతయ్యా' అని. రాముడి పసిహృదయములో ఏదో సందేహం రేగుతున్నదని తాత గ్రహించాడు. మనస్సేదో శంకించింది. ఆత్మ ఏదో జ్ఞప్తి చేసింది. గుండెగతుక్కుమంది. నిబ్రదొక్కుకుని

'ఆఁ! నీకు వచ్చాయా?' అన్నాడు.

"అదికాదు తాతా. రంగడికి అమ్మా, నాన్నా ఉన్నారుగా. మరినాకు' పసి హృద యానికది స్పష్టం కాలేదు. హృదయం నకు వేసిన కళ్లెం సడలింది. గట్టుదెగిన సముద్ర నీటి ప్రవాహములాగా పురికాయి కన్నీళ్ళు. హృదయంలో దాచుకున్న బడ బాగ్ని రగిలింది. అగ్ని భూకంపం బయ ల్దేరుతుంది. లావా వెదజల్లుతోంది. ఆ వేడిని భరించుకోలేకుండా సతవసౌతు



న్నాడు. పైగా నిగ్రహంతో కళ్ళు తుడుచు కున్నాడు. తన కన్నీళ్లతో ఆశాజ్యోతి ఆరి పోకూడదు. అందుకని 'నీకులేరు బాబూ' అని బుజ్జగిస్తూ చెప్పాడు. రాముడికా సమాధానము సంపూర్ణ సంతృప్తి నీయులేదు. కాని 'మరి పంతులమ్మ అంద రికీ ఉంటారని చెప్పిందే ?' అన్నాడు. తాత మనసు భారమైంది. 'ఎవరో అదృష్ట వంతులకుగాని అమ్మా, నాన్నలతో ఉండే అదృష్టం లభించదు బాబూ. నీ దుర దృష్టం ఈ నమదాంధకారరూపంలో వచ్చింది' అన్నాడు. తాత ఏదో లోకంలో ఉన్నట్లు మాట్లాడుతున్నాడు. రాముడికీ మాటలు అర్థంకాలేదు. సందేహం తీరలేదు. ఆలో చించాడు చివరకు 'తాత చెప్పినట్లు కొందరికి అమ్మా నాన్నా ఉండరేమో' అని సమాధాన పరచుకొని నిద్రపోయాడు. తాతమనసు రాయిపడిన తటాకంలా ఉంది. కొంతసేపటికి తేరుకొని, చూరుకుకట్టిన బట్టలమూట దింపాడు. ఆరోజు మిగిలిన డబ్బులు అందులో ఉన్న ముంతలో వేసి మళ్ళీ కట్టేశాడు. రాముడి పెద్దచదువులకి ఋప్పట్నుంచే జాగత్త పడుతున్నాడు. దాచే విషయం ఆ పారసుడికే తెలియనీయులేదు. మనవడి ముఖంవంక చూశాడు, నిద్రలో కూడా ఆలోచిస్తున్నట్లు కనబడ్డాడు. వాడి సందేహం తీరలేదు. మరి భయంకరమైన గతాన్ని చెప్పి బాధనెరుగని ఆ నిర్మలమైన వెన్నలాంటి హృదయంలో మచ్చలు పెట్టడం తాత కిష్టంలేక పోయింది. గంగయ్య తాత మళ్ళీ మేను వాలుస్తూ భారంగా నిట్టూర్చాడు. తెల్లని చిరు నవ్వుతో, తిరిననయను తెచ్చిన వింతు తనంతో శాంతంగా కనబడే తాత, తన నుదుటి ముడుతలలో ఎన్నో లెక్కలేనన్ని బాధలను—అతి ఓర్పుతో యిముడ్చు కున్నాడు. రాముడు తన ఆశాజ్యోతి. పంచప్రాణాల్లో ఒకటి. వాడు అభివృద్ధికి వచ్చినతర్వాత 'వాణ్ణి—ఆ రఘునాధరావు గాణ్ణి.'

అప్రయత్నంగా తాత పిడికిలి బిగిసింది. పండ్లనుండి ఎందుకో ప్రతీకారం అనే మాటలను 'పటపట' అను శబ్దాలతో మారు మోగిస్తూ జ్ఞప్తికి తెస్తున్నాయి. లోతుకుపోయిన కళ్ళల్లో దీపపు గుడ్డి కాంతితో కలిసి ఎర్ర జీర మెరసింది. మరు క్షణం కళ్ళు చెమ్మగిల్లాయి. మసక తెర

(36వ పేజీ చూడండి)


# మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

## త్వరగా కరుగుతుంది, త్వరగా ఇముడుతుంది

కనుకనే మామూలు బిళ్ళల కన్నా
రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.









మామూలు బిళ్ళల వలెగాక: ఆస్ప్రో అతి సూక్ష్మమైన అణువులు త్వరగా ఇముడుతాయి. నొప్పిని కలిగించే చోటుకు శీఘ్రగతిని చేరి సత్వర నివారణ కలిగిస్తాయి.

మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను: తలనొప్పి • ఒళ్ళు నొప్పి • జలుబు • ఫ్లూ • కీళ్ళ నొప్పులు • గొంతు నొప్పి • పంటి నొప్పులకు వాడండి

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి.

## నొప్పిని అతి శీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది

నికోలస్ (N) తయారు

AG.5711

ఇలో నాటి సంఘటన ఒక దుస్వప్నంలా తోచింది తాతకు.

* * *

పేటపాలెంలో ఏ చిన్న దొంగతనం జరిగినా 'అది నరిసిగాడి పనే' అనేవారు. దొంగగా వాడికున్న పేరటువంటిది. కొబ్బరి కాయలు దింపేటప్పుడు రెండుసార్లు పట్టుబడ్డాడు. చితకబాదిచి గంగయ్య మొహం చూసి వదిలేశారు. తలలో నాలుకలా మెలిగే గంగయ్య్య కడుపున చెడబుట్టాడని తెగ తిట్టేవారు. మానవ జీవనబాటలో అనేక మలుపులుండవచ్చు. ఒకో మలుపులో అంతవరకూ అంధకార బంధురమైన బాటపై వెలుగు కిరణాలు ప్రసరించవచ్చు. నరిశిగాడి జీవితంలో ఆ మలుపు వచ్చింది.

సోములు కౌలుకుచేసే తోటలోని మామిడికాయలు మాయంచేసి పట్నంలో అమ్ముకుని కులాసా చేశాడు నరిశిగాడు. అయితే దాని ఫలితం అతణ్ని దిగ్భ్రాంతున్ని చేసింది. సోములే వంక పెడుతున్నాడని యజమాని తోట లాగేసుకున్నాడు. దిక్కులేని సోములు కుటుంబం ఘొల్లుమంది. నానాకష్టాలపాలయింది. అంతవరకు ఆలోచించడమెరుగని నరిసిగాడి హృదయం కళింగయుద్ధానంతరం మారిన అశోకుని లాగా కరిగిపోయింది. 'యిక దొంగతనం చేయమూ' అని ఒట్టు పెట్టుకున్నాడు. కష్టించి పని చేయడం నేర్చుకున్నాడు. అందరూ సంతోషించారు. రామయ్య హృదయం సంబరపడిపోయింది. దాదాపు అందరూ నరిసిగాడి గత జీవిత దృశ్యాన్ని మర్చిపోయారు.

రఘునాథరావుగారి కుమార్తె పెళ్లి పాలేరు గంగయ్యకు తలకుమించిన పనైంది. కొడుకును సహాయంగా పిలిచాడు ఇంటి పనులకు. రఘునాథరావు అయిష్టంగానే ఒప్పుకున్నాడు తన యింట్లో నరిశిగాడు పనిచేయడానికి. వాడు పనికిలోకి ప్రవేశించిన మర్నాడే పెళ్ళి నగలు పోయాయని అందరూ గాభరాపడ్డారు. అందరి అనుమానమూ నరిశిగాడిమీదే. వాడు 'నేను తీయ లేదు దొరా' అని మొత్తుకున్నాడు. ఐనా లాభం లేకపోయింది. చెట్టుకు కట్టేసి కొట్టారు. గంగయ్య పరుగున వచ్చాడు. పరిస్థితి చూసి నీళ్లు కారిపోయాడు. 'నాకేం తెలవదయ్యా' నరిశిగాడి గొంతు

# కాలచక్రం

(21వ పేజీ తరువాయి)

బాధతో పూడుకుపోయింది. 'నిజం చెప్పరా' అంటూ తలో దెబ్బ వేశారు. గంగయ్య చూడలేకపోయాడు.

'మిదాగండిబాబూ' అన్నాడు. కొడుకు కళ్ళల్లోకి ఆనునయంగా చూశాడు. 'చెప్పరా నిజం చెప్పు. నిన్నేం చెయ్యరు. నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డము.'

నరిసిగాడు అసహాయంగా చూశాడు. 'నాకేం తెల్దు' అన్నాడు.

చెంప 'చెళ్ చెళ్' మని నాల్గుసార్లు మ్రోగింది.

'నిజంగానయ్యా రాముడితోడు' నరిశిగాడన్నాడు. కళ్ల నీళ్ళు ఏకధారగా ధారలు కట్టాయి. గంగయ్య హృదయ సాగరం ఉప్పొంగింది. నిజమేనేమో! ఒకప్పుడు దొంగ కాబట్టి అనుమానించడం అన్యాయం.

అదే పైకి అన్నాడు. మరుక్షణం వీధిలో పడ్డాడు. మూడురోజులు ఆ కుటుంబానికి కూడూ, నీళ్ళు లేవు. మూడవరోజు రాత్రి నలుగురు నరిశిగాణ్ని చేతులమీద తీసుకొచ్చి కుక్కి మంచంలో పడేసి పోయారు. సోదమ్మ హృదయం బద్దలయింది. రక్తం ముద్దగావున్న కన్న కడుపును చూడగానే ఆమె పై ప్రాణాలు పైనే పోయాయి. తెలిసిన మందులేవో వాడారు. రెండురోజులు నరకయాతననుభవించి నరిశిగాడు కన్నుమూశాడు.

గుండెజబ్బుతోవున్న సోదెమ్మ కూడా బెంగతోడైనందున కొద్దిరోజుల్లోనే కొడుకు ననుసరించింది. గంగయ్య లేచాడు. అతని లోని ప్రతి అణువూ ప్రతీకారాన్ని కలవరిస్తున్నాయి. దళారి రంగయ్య గంగయ్యను కలుసుకున్నాడు. 'ఏం చేద్దామనుకుంటున్నావ్?' అన్నాడు సానుభూతిని చూపి. 'పేదవాడికి ధైర్యం, సానుభూతి, దైవం, ప్రభుత్వం లేవా' అన్నాడు గంగయ్య ధైర్యంగా. రంగయ్య పెద్దగా నవ్వాడు. అది అనుభవంతో నిండింది.

'పిచ్చివాడా, పోలీసులొచ్చి వాళ్ళింట్ల విందుగుడుస్తారు. ౼తూమంత్రం చదువుతారు. అంతే; అందుచేత ...' రంగయ్య ఆగాడు.

'నామాట విని ఈ రెండువందలు తీసుకొని జరిగింది మర్చిపో' అన్నాడు. నిజమే ఆ పరిస్థితుల్లో తాను చేయగల్గిందేమీ లేదు. కాని ప్రతీకారం...? తానూ వాళ్ళంత స్థితిలోకి రావాలి. తన మనవడు రాముణ్ని చదివించి అభివృద్ధిలోకి తేవాలి. అప్పుడు 'నా ఆయుధం రాముడౌతాడు.'

అర్ధరాత్రి గంగయ్యా, రాముడూ, కోడలూ ఆ గ్రామం వదిలారు. కాని స్మృతులు హృదయంలో ముద్రలే. తర్వాత కోడలు ఆ రెండువందలు పట్టుకొని ఎవరితోనో లేచిపోయింది. తాత విచారించలేదు. తాత దృష్టి రాముడిమీదే.

ఎక్కడో కాపలాకుక్క మొరిగింది. గుడ్లగూబ వికృతంగా అరచింది. ఠంగ్ ఠంగ్ మని కచేరిలో పన్నెండు గంటలు మ్రోగాయి. తాత మళ్ళీ మగతగా మేను వాల్చాడు.

* * *

'ఆ గరం గరం మసాలా'— కేకలు వేస్తున్న తాత దృష్టి ఆ కుర్రాణ్ని అన్వేశిస్తూనే ఉంది. ఆ కుర్రవాడి జాడ కనుపించలేదు.

'ఏం రంగులచొక్కా బాబూ, నీ ప్రక్కనుండే బుడతడేడీ ?' అన్నాడు తాత. 'ఓ వాడు రవి. కాని లేదని బళ్లో కూర్చున్నాడు' అన్నాడతను.

'పిల్చుకురా బాబూ' అన్నాడు తాత. కుర్రవాడు వెళ్ళి రవిని వెంటబెట్టుకొచ్చాడు. తాత రవి మొహంలోకి చూశాడు.

'తాతా, డబ్బులేదు. రేపిస్తాలే' భయపడుతూ చెప్పాడు. రవి తాత చిన్నగా నవ్వాడు.


'డబ్బు సరేలేబాబూ, మసాలా తీసుకో' అన్నాడు.

అనుబంధమేదో పెనవేస్తున్నట్లుంది యిద్దరినీ. రవి భయం భయంగా అన్నాడు 'వద్దు' అని. పొట్లం కట్టబోతున్న తాత ఆగాడు ఆశ్చర్యంగా 'ఏం బాబూ?' అన్నాడు.

'మరే పూరికే తీసుకోవద్దని అమ్మ కొట్టింది.'

తాత ఆ తల్లి అభిమానాన్ని మెచ్చుకున్నాడు. 'చెప్పకు బాబూ' అంటూ బలవంతంగా పొట్లం చేతుల్లో పెట్టాడు. రోజురోజుకి తాత, రవిల స్నేహం అభివృద్ధి

పొందుతున్నది. రవి ముద్దు పలుకులతో అగాధమైన తన గతాన్ని మర్చిపోతున్నాడు తాత. తాతకు రాముడు ఆశాజ్యోతి ఐతే రవి ఆనందః హారి. ఆరోజు తాత మసాలా అమ్మి యింటికి వచ్చాడు. 'రాముడూ' అని పిల్చాడు. జవాబు రాలేదు. మళ్ళీపిల్చాడు. ప్రక్కింటి లచ్చమ్మ వచ్చింది. 'అన్నా' అంది కళ్ళంబడి నీరు కారుస్తూనే. తాత ఖంగారు పడ్డాడు. 'ఏమిటమ్మా!' అన్నాడు. లచ్చమ్మ మాట్లాడలేదు. తనింట్లోకి వెళ్ళింది. తాత కూడా ఆదుర్దాగా వెళ్ళాడు. రాముడు స్మారకం లేకుండా మంచంమీద పడున్నాడు. శరీరం లింగాగ్ని జ్వాలలవలె కాలిపోతున్నది. కాలికి పెద్దకట్టు—తాత గుండె వ్రయ్యలయ్యింది. తన ఆశాజ్యోతికి విషవాయువు సోకింది. 'ఏమిటమ్మా?' అన్నాడు. లచ్చమ్మ వెక్కి వెక్కి




## కాలచక్రం

ఏడ్చింది. 'కోతికొమ్మచ్చి' ఆడుకుంటూ చెట్టు మీదనుంచి పడ్డాడంట. అసలే దాని మీద గాలి వుందంటాడు.' తాత రాముణ్ణి బుజాన వేసుకొని డాక్టరు వద్దకు తీసుకెళ్లాడు. అయినా కూడ ప్రయోజనం శూన్యం. పదిహేనురోజులకు కూడా మెరుగులేదు. రాముడు బాగా నీరసించిపోయాడు. తాతకన్నంలేదు. నీళ్ళు లేవు. పిచ్చివాడులా ఉన్నాడు. ఒకరోజున రాముడు కన్ను విప్పాడు. తాత హృదయములో ఆనందమయూరం నృత్యం చేసింది. జీవిత బీజం అంకురించింది. అయితే అది క్షణికం. రాముడికి మళ్ళీ స్పృహ తప్పింది. అంతే మరి కన్ను విప్పలేదు రాముడు. తాత గుండెలు బాదుకున్నాడు. పూడ్చిపెట్టి వచ్చి తాను కూడా మరో లోకంలో ఉన్నట్లు ప్రవర్తించసాగాడు. మూడురోజులకు కూడా నీళ్ళు లేవు. నాల్గవనాడు పట్టి బుంగ బుజాన్న వేసుకొని స్కూలుకు వచ్చాడు. అందులో తినుబండారాలేమీ లేవు. పిల్లలంతా మరొకడి దగ్గర కొంటున్నారు.

'తాతా' ముద్దు పలుకు విని ఉలిక్కిపడ్డాడు తాత.

రవి! తాత కళ్ళకు రవి రాముడులాగే కన్పించాడు. 'రాముడూ' అంటూ అరచి ఎత్తుకున్నాడు. రవి చిన్నబుచ్చుకొన్నాడు. 'నా పేరు మర్చిపోయావా తాతా నేను రవిని.' అన్నాడు. గతం ఒక పీడకలగా తోచింది తాతకు. కన్నీళ్ళు తుడుచుకున్నాడు.

'అవును బాబూ, ని పేరు రవే నా రాముడివి' హృదయానిక్కి హత్తుకున్నాడు.

'తాతా మరి నీవు రావడంలేదే ఆయొచ్చిందా?' అన్నాడు.

తాత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నిజంగా వీడు తన రాముడే.

మర్నాడు రవిని యింటికి తీసుకు వెళ్ళాడు. మిఠాయి కొని తినిపించాడు. మరొనాడు రవి రానన్నాడు. 'అమ్మ వెళ్ళవద్దని కొట్టింది' అన్నాడు.

తాత హృదయం నీరసపడిపోయింది. తప్పేముంది తమ బిడ్డను జాగ్రత్త చేసుకుంటున్నారు! ఐనా తనకు రాముడైన రవి లేనిదే బ్రతకలేడు, బ్రతకబోడు. రవిని తాను పెంచుకోవడానికి తల్లిదండ్రులు ఎంతటి పేదవారైనా అంగీకరించరు.

జీతంలేని నౌకరుగానైన చేరాలి.

రవిని చూస్తూ తన శేషజీవితం గడపాలి.

'బాబూ మీ యిల్లెక్కడ?' అడిగాడు తాత.

'రా తాతా' అన్నాడు రవి.

అతి తక్కువద్దెతో లభించే చిన్న యిల్లది.

'అమ్మోయ్ నేను చెప్పానే ఆ తాతొచ్చాడేన్' రవి అరచాడు.

'ఎవరూ?' అంటూ ఓ ఏభైఏళ్ళ మనిషి బైటకొచ్చాడు.

'తాతయ్యా' అంటూ రవేదో చెప్తున్నాడు.

అతన్ని చూడగానే తాత వంటిమీద తేళ్ళూ, జెర్రెలూ ప్రాకాయి. వేగంగా బైటపడ్డాడు.

తన కొడుకు చేసిన అపరాధానికి, మరొకరిని అనుమానించి చంపిన పాపానికి, ఆ కుటుంబ శాపానికీ గుర్తై ఆధారం లేక అలమటిస్తున్న రఘునాధరావు క్షణంలో తేరుకున్నాడు.

'గంగయ్యా' అంటూ బైటకు వచ్చాడు. కన్పించలేదు. రవి అర్ధంకాక చూస్తున్నాడు.

బ్రతుకుతెరువుకోసం రోజూ వ్యర్ధ విచారంచేస్తూ కూర్చున్న రఘునాధరావు 'మణియార్డర్' సార్' అన్నమాట విని ఆనందంతో లేచాడు.

నాల్గువందల రూపాయలు! తనకు పంపిందెవరు?

'రవి చదువుకు నా స్వార్జితం' గంగయ్య.

గంగయ్య హృదయం చదివి రఘునాధరావు వింతపడ్డాడు. పశ్చాత్తాపం హృదయాన్ని పిండివేసింది.

రవి తాతకోసం చాలాకాలమెదురు చూశాడు కాని తాత మరెప్పుడూ కన్పించలేదు. ●